క
థా
ని
క

ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి

# చెట్టంత మనిషి

[ఎవరో ఏనాడో నాటిన ఆ రావిమొక్క పెరిగి పెద్దదయి ఎందరకో ఆశ్రయమిచ్చి, ముసలిదై పోయింది. రోడ్డు వేయడానికి ఆ చెట్టు అడ్డం వచ్చింది పూరివారికి. చెట్టును నరికివేయాలన్న ఆలోచన పూరివారికి కలిగింది. ఆ చెట్టువంటివాడే శరభయ్య.]

పగలంతా నిస్త్రాణ కష్టించిన సూర్యుడు వెల వెల బోతున్నాడు. కొద్దిక్షణాల్లో, చీకట్లు చిమ్మేసి, తెరచాటుకు పోబోతున్నాడు. భూమి యింకా వేడిసెగలు కక్కుతూనేవుంది. ఆకుకూడా కదిలించనని శపథంపట్టిన వాయుదేవుడు యిట్టే తల విదిలించేశాడు. రావిచెట్టు చిటారుకొమ్మ అటూ యిటూ ఊగటం మొదలుపెట్టింది. ఆకాశం రంగులు మార్చుకుంటోంది ఎర్రటి రంగల్లా పూర్తిగా తెల్లపడకముందే, కాటుకరంగు అక్కడక్కడ కనిపిస్తోంది. మేఘాలు మెల్లిమెల్లిగా నల్లకప్పువేసుకుంటున్నాయి. పల్చటి మేఘాలన్నీ, దట్టమయిపోతున్నాయి. గాలిజోరుకు దారీ తెన్నూ లేక అటూ యిటూ పరుగెత్తుతున్నాయి. గాలి ప్రళయంగావీస్తూ, భూమి మీదికి ఎగబాగుతోంది. ఫెళఫెళమంటున్న ఆకులపోగును గిరగిర తిప్పేస్తూ, విరజిమ్మేస్తోంది గాలి. సుడిగుండంలాగ తిరిగిపోతున్న గాలి వలయంలో, అన్నీ గుండ్రంగానే తిరుగుతున్నట్లు కన్పిస్తున్నాయి.

శరభయ్య వీధి తలుపులు గట్టిగా బిగించేశాడు. ప్రకృతి చిద్విలాసాన్ని కిటికీతలుపుల సందుల్లోంచి చూడటానికి ప్రయత్నిస్తున్నాడు. ఇంత తీవ్రంగా విజృంభించటం తాను అదివరలో చూసినట్టు జ్ఞాపకం రావటంలేదు. ఒళ్ళంతా బిగదీసుకుపోతోంది. తెగ దప్పిక వేస్తోంది. నాలిక పిడచకట్టుకుపోతోంది. ఆనాడు కాసిన ఎండేనా! ఆనాడు వీచిన వడగాల్పులేనా! అంత ఉష్ణంతో రేగిపోయిన శరీరంమీద, హఠాత్తుగా శీతల వాయువులు వచ్చితాకేటప్పటికి, ఎర్రగా కాలిన మట్టిపాత్ర మీద చన్నీళ్లు చల్లినట్లయింది. వాయు వేగానికి ధణ ధణ మోతలు వినిపిస్తున్నాయి. ఏ యింటిమీద రేకులు లేచిపోయినాయో!


రంగా స్టేషనరీ ప్రొడ్యూసర్సు కో.,
మచిలీపట్నం

మా చే

ఆఫీసులకు - వ్యాపారస్థులకు కావలసిన అన్నిరకముల కవర్లు, కార్డులు, ఫైల్సు, హింజ్ఫైలు బోర్డ్సు, పేస్టింగు ఫైల్సు, ప్లాటుఫైల్సు, క్రాస్ ఫైల్సు, రికార్డుఫైల్సు, రైటింగుప్యాడ్సు, ఆఫీసుప్యాడ్సు, లెటరుపాడ్సు, డూప్లికేటు నోటుపుస్తకములు, షార్టుహేండు నోటుపుస్తకములు, అన్నిసైజులలో ఎకౌంటు పుస్తకములు, మినుటుపుస్తకములు, విద్యార్థులకు కావలసిన పుస్తకములు అన్నిసైజులలోను, శుభకార్యములకు కావలసిన కవర్లు తయారుచేసి యివ్వబడుచున్నవి.

ఇట్లు
వడ్డి రంగారావు
ప్రొప్రయిటర్ రంగా స్టేషనరీ ప్రొడ్యూసర్సు కో.,

సంక్రాంతి శుభాకాంక్షలు
గ్రంథాలయాలకు విద్యాసంస్థలకు

★

తెలుగులో వెలువడిన ఏ పుస్తకమునైననూ సకాలములో అందచేయ గలము.

ఉత్తమ గ్రంథప్రచురణే మా ధ్యేయము

★

ఆదర్శ గ్రంథమండలి
సూర్యారావుపేట — విజయవాడ 2

మేఘాలు గర్జిస్తున్నాయి. ఉరుములు, మెరుపులతో ఫెళ ఫెళ మంటోంది, ఆకాశమంతా. గాలి తాకిడికి తట్టుకోలేక, రావిచెట్టు విలవిలలాడిపోతోంది. చేతులు బారజాపి కాపాడమన్నట్టు, కొమ్మల్ని పొడుగ్గా సాగించి, ప్రాధేయపడుతున్నట్లు, నాలుగు వైపులా రక్షణకోసం చూస్తోంది. ఆ రావిచెట్టు యీనాటిదికాదు ఎన్నో ఏళ్ళ క్రిందట, యితరులకోసమని, ఓ వృద్ధుడు నాటిన చిన్న మొక్క! అదే మహావృక్షమయి, ఎంతో జీవరాసికి ఆశ్రయాన్నిస్తూ వస్తోంది. ఆచెట్టును ఆసరా చేసుకుని ఎన్నో పక్షులు గూళ్లను కట్టుకున్నాయి ఇతరత్రా ఆశ్రయంలేని స్వేచ్ఛాజీవులు, ఆ చెట్టుకిందే కాలాన్ని నెట్టుతున్నారు!

ఆ ఊరు రావిచెట్టుతోపాటే పెద్దదయిపోయింది, అనాగరికతా లక్షణాలన్నీ విదిలించేసి, సభ్యతా ప్రపంచంలోకి చొచ్చుకుపోవడానికి ఆ ఊరు ఎప్పటికప్పుడు తహతహలాడుతూనే వుంది. కొత్త తొడుగులతో, శోభాయమానంగా కనబడాలని విశ్వప్రయత్నం చేస్తూనేవుంది. అంధకారాన్ని పటాపంచలు చేయడానికేమో అన్నట్లు, విద్యుద్దీపాలువచ్చి వెలిసినాయి. చందమామ చల్లటి కిరణాలు ప్రసరించని రోజుల్లోకూడా, యీ దీపాల వెలుగుతో, చీకట్లగుత్తుల్లోంచి దార్లు చేసుకుని మానవాళి సాగిపోతోంది. ఎన్నెన్నో కొత్త కొత్తవి ఆవిర్భవిస్తున్నాయి. ప్రజల మనస్తత్వాల్లో మార్పులు జోరబడ్డాయి. ప్రేమ, ఆప్యాయతల స్థానాల్లో, అవసరం అవకాశాలు చోట్లు చేసుకుంటున్నాయి ఫ్యాక్టరీలు, యంత్రాలు, రావటం మొదలు పెట్టినప్పటినుంచి, మానవుడుకూడా ఒక రకమైన యంత్రమనే సిద్ధాంతంలోకి వచ్చారు. ఎంతచేసినా, ఆ ఊరికి, యింకా యేదో చెయ్యాలనే అనిపిస్తోంది. సన్నటి సందులన్నింటినీ, విశాలమైన రోడ్లగా మార్చెయ్యటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కాని యింకా కొన్ని యిరుకుగానే వుండిపోవాల్సి వచ్చింది. అందులో శరభయ్య యింటిముందు రోడ్డును విశాలం చెయ్యటానికి ఓ పెద్ద ఆటంకం ఒకటి వుంది. అదే రావిచెట్టు! మొక్కను నాటిన ఆ వృద్ధునికి రాబోయే మార్పులను గురించిన ఊహాలేకపోయింది! రోడ్డుకు అడ్డంగా యీ రావిచెట్టు, పెద్ద అభివృద్ధి నిరోధక శక్తిగా పరిణమించింది! దీన్ని తీసెయ్యాలనే అభిప్రాయం చాలామందికి కలిగినప్పటికి, చెప్పటానికి వెనకాడుతున్నారు మనసుల్లోవున్న ఆలోచనలు, కార్యరూపం దాల్చలేక మూగగానే వుండిపోయినాయి ఎవరైనా నలుగురు కలుసుకుని, ఆ ఊరు భవిష్యత్తుగు, రూపురేఖలను ఆలోచించుకుంటున్నప్పుడుమాత్రం, మరి యీ రావిచెట్టు మాటో అని మెదలకండా వూరుకుంటారు ఓసారి ఓ నవయువకుడు, ఆవేశంలో, దీన్ని కొట్టేస్తే సరి అన్నాడు ఉద్రేకంగా.

కిటికీ తలుపుల సందుల్లోంచి వింతగా బైటకు చూస్తున్న శరభయ్యకు, అప్పుడా యువకుడన్న మాటలు యిప్పుడు స్ఫురణకు వచ్చినాయి. ఆయన శ్రవణ పుటాల్ని బ్రద్దలు చేసినట్లనిపించింది. గుండెమీద చెయ్యి పెట్టుకుని అబ్బ ఎంత మాటన్నాడు అనుకున్నాడు ఆవేశంతోపాటు ఆయాసంకూడా యెక్కువయింది క్షణకాలం, ఆయన మస్సు పనిచెయ్యటం మానేసింది. స్తబ్దమయి చైతన్య రహితంగా అయిపోయాడు. పైకి చెప్పలేని సంఘర్షణ, మనస్సులో యిట్టే బయలుదేరింది. ఏదో బాధతో పెనుగులాడుతున్నట్లు కనిపిస్తున్నాడు. ఏవేమిటో జ్ఞాపకం వస్తున్నాయి. తన శరీరంలోకి డబ్బైయి ఏళ్ళొచ్చిపడ్డాయి. నునుపుగావున్న శరీరం కాస్త, ముడతలు పడిపోయింది. అవయవాలు తన ఆధీనంలో లేకుండా పోతున్నాయి. మనిషిలో సత్తువంతా లాగేసింది. తనకూ నలుగురు కొడుకులున్నారు. ముగ్గురు కూతుళ్లున్నారు. తన రెక్కల్లో ఓపిక వున్నంతవరకు, ఒక్క క్షణం మెదలకండా కూర్చుని ఎరగడు, తన విషయం ఎన్నడో మరిచేపోయాడు. ఏం చేసినా, పిల్లలకోసమేగా మరి, అంటూనే చేశాడు. ఇన్నేళ్ళబట్టి, తానుపొందిన అనుభూతి వేరు. ఈమధ్యకాలంలో తాను అనుభవిస్తున్న బాధవేరు. తానుయింకా యేమీ చెయ్యలేని స్థితిలోకివచ్చే చాలారోజులయింది. ఒక్కొక్కప్పుడు తనకే యితరులు చాకిరీ చెయ్యాలసివస్తుందేమోననే భయంకూడా కలుగుతోంది. పిల్లలు పెద్దవాళ్లయి, తనని ఒంటరివాన్ని చేసి ఎవరిదోవన వాళ్ళు వెళ్ళిపోయారు. తానంటే అందరికీ ప్రేమేట! అయితే ఆయన పద్ధతులు మాత్రం ఎవరికీ గిట్టవుట! అందుకనే ఆత్మీయులు చాలా దూరంగా వెళ్ళిపోతున్నట్లు కనిపిస్తోంది. తాను ప్రేమించిన కొడుకులు తనను ఎవగించుకున్నట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఏదైనా భరించవచ్చేమో కాని, నిర్లక్ష్యాన్ని మాత్రం సహించలేను అనుకుంటూ వుంటాడు. కూతుళ్ళు కూడా అల్లుళ్ళమూలంగా చాలా దూరమయి పోతున్నారు! ఆయనకు అన్నీ ఉడిగిపోయినాయి. కాని ఒకటి మాత్రం పట్టుకు పీడిస్తోంది. అదే జీవితంమీద ఆశ, చావంటే చెడ్డభయం ఏదో ఓనాడు తప్పదని తెలిసినా, ఎప్పటికప్పుడు తప్పించుకోవాలనే ప్రయత్నం. ఈ మధ్యలో మంచమెక్కి నాలుగురోజులుపాటు తత్తరడిపోయాడు. ఆ సమయంలో కొడుకులన్న మాటలు తలుచుకుంటున్నప్పుడల్లా. ఒళ్లు కలవరిస్తూనే వుంటుంది ఇంకా మందులు కూడా యివ్వటమెందుకులే అని. అంత బరువయిపోయానా అని వాపోయాడు నిజంగా సాగింపు యింత త్వరలోనే వచ్చేస్తోందేమోనని గజగజలాడిపోయాడు కూడా, ఆ మానసికాందోళనతోనే నిజంగానే కన్ను మూయాల్సిందే! అయితే తప్పించుకున్నాడు. కోరుకుంటే వచ్చేదా అది! వచ్చేటప్పుడు వద్దంటేమాత్రం ఆగుతుందా! అప్పటినుంచి, శరభయ్యకు ఆందోళన ఎక్కువయింది. జీవితంమీద విరక్తి కలుగుతున్నట్లు కనిపిస్తోంది. తన బాధ్యతలు నెరవేర్చుకున్నాననే సంతృప్తి లేకుండా పోతోంది ఇదంతా యెవరికోసం చేశాను అంటూ తనలో తాను ప్రశ్నించుకుంటున్నాడు. వాకిట్లోకి చూస్తున్నాడన్న మాటే తప్ప, అతని మనస్సంతా ఎటో పోతోంది.

క్షణాల్లో గాలి జోరు ఎక్కువయిపోతోంది. రావిచెట్టు కొమ్మలు భయంకరంగా ధ్వనిచేసుకుంటూ, ఒకదాన్నొకటి గట్టిగా రాచుకుంటున్నాయి. మొదలుకూడా కదులుతున్నట్లనిపిస్తోంది శరభయ్యకు ఆయాసం యెక్కువయిపోయింది. తన మనస్సు యిట్టే రావిచెట్టువైపుకు మళ్ళింది. ఆయన గుండె గుభేలుమంటోంది తాపం యెక్కువయిపోతుంది. ఎంత చెట్టు, ఎంత చెట్టు, ఇదే ఊగిపోతోందే, సామాన్యపు గాలిగాలేదు, ఏదో విలయం ముంచుకొచ్చేటట్టే వుంది అను

(తరువాయి 27 వ పేజి)

## సాహితీ ప్రియులకు సదవకాశము

వినోదానికి ! ★ విజ్ఞానానికి !!

### శ్రీముఖ ప్రచురణలు

| | సంకలనము | వెల |
|---|---|---|
| మణిమంజీరాలు (10 వివిధ రచయితల కథలు) | కె. ఆర్. కె. మోహన్ | 2-50 |
| తుషార బిందువులు (8 వివిధ రచయితల కథలు) | " | 2-00 |
| సుమ సౌరభాలు (15 వివిధ రచయితల కథలు) | " | [illegible] |
| దేవత [నవల] | రచన : కె.ఆర్.కె.మోహన్ | 1-00 |
| వక్రించిన సరళరేఖలు [నవల] (ఇందులోని కొంతభాగము "లేత మనసులు" చిత్రంలో తీసుకో బడింది) | " | 3-00 |
| To-Morrow's Truths about The Moon Told To-day | By K. R. K. Mohan | 2-00 |

ప్రతులకు

**శ్రీముఖ పబ్లికేషన్స్**

పోర్టురోడ్ : : మచిలీపట్టణము


## చెట్టంత మనిషి

(14 వ పేజీ తరువాయి)

కుంటున్నాడు. ఇంత మహావృక్షాన్ని, కొట్టేద్దామనుకొంటున్నారు, ఎవరికీ శ్రమకలిగించకుండానే తనంతట తానే భూమిమీదికి ఒరిగిపోయేటట్లే వుంది! ఈ చెట్టే నిలవలేకపోతే, యీ వూళ్ళో వుండేదెవ్వరు యింకా! కళ్లార్పుతూ ఆ కిటికీలోంచి, రావిచెట్టు వైపుకే నిర్ఘాంతపోయి చూస్తున్నాడు, కిటికీ తలుపులు యిట్టే తెరుచుకున్నాయి. దబదబ వానజల్లు మొహానవచ్చి కొట్టింది. ఆయన ఉక్కిరి బిక్కిరయిపోతున్నాడు, మొహాన్ని తుడుచుకుంటూ, అదురుగా ఆవేదనగా వాకిట్లోకి చూస్తున్నాడు, ఆయన ధ్యాసంతా ఆ రావిచెట్టు మీదే వుంది. ఆ చెట్టు ఏమయిపోతుందో అనే బాధతో ఆరాటపడుతున్నాడు. హృదయం బరువెక్కిపోతోంది. శరీరం వణికిపోతోంది. చూస్తూచూస్తుండగానే, రివ్వున వీస్తున్న గాలి, రావిచెట్టును, నాలుగువైపులా చుట్టేసింది, అరుస్తున్న పక్షుల ఆవేదనలు అణిగిపోతున్నాయి. ఎక్కడా మనిషి అలికిడి వినిపించటంలేదు. గాలిమోతే గట్టిగా వినిపిస్తోంది. క్షణంలో ఫెళఫెళమని ధ్వని వినిపించింది. అంతయెత్తు చెట్టు నేలకు ఒరుగుతున్నట్లు, శరభయ్య గమనించాడు ఆయన కళ్లు జిగేలుమన్నాయి.

అమాంతం లేచి, గుండె బాదుకుంటూ, 'రావిచెట్టు ఒరిగింది, రావిచెట్టు ఒరిగింది...' అంటూ పెద్దపెట్టున కేకవేసి, గభాలున క్రింద పడిపోయాడు శరభయ్య

—




నాలుగవ సంక్రాంతి కానుక

**ఫొటోలకు తగ్గింపు రేట్లు**

**10-1-65** నుండి **25-2-65** వరకు.

**వి. ఆర్. ఫొటో సెంటర్**

దుర్గామహల్ వద్ద, మచిలీపట్టణము.